www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం | 23 | జూన్ | 2026 | పేజీలు: 08



# "మత్తు వదలండి... మైదానాలు చేరండి"

## రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి



**మహబూబ్ నగర్ ,(అక్షిత న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 12కోట్ల 53 లక్షల రూ ల వ్యయంతో చేపట్టనున్న క్రీడా మౌలిక సదుపాయాల పనులకు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన మంత్రి వాకిటి శ్రీహరి మత్తు వదలండి... మైదానాలు చేరండి" అని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి,మత్స్య,క్రీడలు,యువజన సర్వీసుల శాఖా మంత్రి వాకిటి శ్రీహరి యువతకు పిలుపునిచ్చారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఇండోర్ స్టేడియం గ్రౌండ్ మైదానంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో 12.53 కోట్ల రూపాయలతో(10.70 కోట్ల రూ.లతో అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్, ఒక కోటి రూ.లతో నాలుగు ఓపెన్ జిమ్స్,51 లక్షల రూ.లతో ..మిగతా 2లో

# చిరకాల వాంఛ నెరవేరిన వేళ

**దుందుభి వాగుపై రూ.20 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జికి శంకుస్థాపన**

**ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పట్టుదలతోనే చిరకాల కల సాకారం**

**మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం**

**నాగర్‌కర్నూల్ అభివృద్ధికి మరిన్ని నిధులు**

**రాష్ట్ర పంచాయతీరాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి :** నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూరు మండలం సిర్సివాడ గ్రామం వద్ద దుందుభి వాగుపై రూ.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జడ్చర్ల ఎమ్మెల్యే అనురుద్ రెడ్డితో..మిగతా 2లో





# విద్యార్థిని భవిత బుగ్గి

## ఓ యువకుడి ప్రాణం బలి

**ఇంకా స్పందించరా..?**

**రహదారులా.. ఇసుక లారీల పార్కింగ్ స్థలమా?**

**నీట్ విద్యార్థిని భవిష్యత్తుకు దెబ్బ..**

**అంబులెన్స్‌లో యువకుడి మృతి**

**మణుగూరు-బయ్యారం రహదారిపై ఇసుక లారీల బీభత్సం**

**కలెక్టర్, ఎమ్మెల్యే జోక్యం కోరుతున్న ప్రజలు**



**భద్రాద్రి కొత్తగూడెం /అక్షిత బ్యూరో :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు, బయ్యారం ప్రధాన రహదారి ఇసుక లారీలతో నిండిపోయి ప్రజలకు నరకయాతనగా మారింది. రహదారిపై భారీ సంఖ్యలో ఇసుక లారీలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాల్చింది. విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు, మహిళలు, వృద్ధులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల ..మిగతా 2లో

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం

**హాస్టల్, విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**తంగళ్ళపల్లిలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల, అక్షిత బ్యూరో :** మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లిలోని సిరిసిల్ల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ..మిగతా 2లో

# ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం వద్దు

**ప్రతి ఓటును కాపాడాలి.. బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి**

**మీనాక్షి నటరాజన్.. ఇంటింటికి వెళ్లాలి**

**అనుకూల ఓట్లను ఉంచి ఇతర ఓట్లను తొలగించే యత్నం**

**వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అవగాహన బీఎల్ఏల శిక్షణ సదస్సులో టీపీసీసీ చీఫ్, ఏఐసీసీ ఇంచార్జ్**



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో హంటర్ రోడ్డులోని డీ కన్వెన్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సదస్సు, ఓటర్ల జాబితా సవరణపై బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య ..మిగతా 2లో

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం

**మొదటి పేజీ తరువాయి...**



ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా డైనింగ్ హాల్ కి వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా వారితో మాట్లాడారు. ఈరోజు ఏ ఏ ఆహార పదార్థాలు వడ్డించారో ఆరా తీశారు. మెనూ చార్ట్ పరిశీలించి.. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిచెన్ గోదాంలో బియ్యం, పప్పులు ఇతర ఆహార పదార్థాలను నాణ్యతను పరిశీలించారు. ఎంతమంది విద్యార్థులు వచ్చారో ఆరా తీశారు. అనంతరం వసతి గదులను, టాయిలెట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులందరూ తరగతులకు హాజరయ్యాలా చూడాలని సూచించారు. విద్యాలయాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం వద్దు

**మొదటి పేజీ తరువాయి...**

అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. వీరికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షుడు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన బీఎల్ఏల శిక్షణ సదస్సులో నేతలు పాల్గొని దిశానిర్దేశం చేశారు.పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...వరంగల్ నగరంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, దేశంలో ప్రజాస్వామ్య విలువలు ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్లను జాబితాల నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

ఈ సమావేశంలో సదస్సు బీఎల్ఏ ఇంచార్జ్,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు రియాజ్,కుసురు పాషా,డీసీసీ అధ్యక్షులు వెంకట్రామ్ రెడ్డి, అయూబ్, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "మత్తు వదలండి... మైదానాలు చేరండి"



**మొదటి పేజీ తరువాయి...**

ఇండోర్ జిమ్, మహిళల అథ్లెటిక్స్ హాస్టల్ మిగిలిన పనులకు 32 లక్షల రూ.లు) వ్యయంతో పలు ఆధునిక క్రీడా సదుపాయాల నిర్మాణానికి ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి క్రీడలకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ క్రీడా కారులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు

ఈ నెల 17 నుండి 26 వరకు నిర్వహించనున్న నషా ముక్త్ భారత్ సప్తాహ్ సందర్భంగా మాదక ద్రవ్యాల కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.మాదక ద్రవ్యాల నిర్మూలన పై పోస్టర్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్.పి శ్రీమతి డి.జానకి, మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్,స్థానిక కార్పొరేటర్ ఉమర్ కొత్వాల్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు , డివైఎస్ఓ రాజశేఖర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని భవిత బుగ్గి







**మొదటి పేజీ తరువాయి...**

అవసరాల కంటే ఇసుక రవాణాకే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**నీట్ పరీక్షకు ఆలస్యం.. అవకాశం కోల్పోయిన విద్యార్థిని**

ఇటీవల నీట్ పరీక్ష రాయడానికి మణుగూరు నుంచి బయలుదేరిన ఓ విద్యార్థిని, ఇసుక లారీల కారణంగా ఏర్పడిన ట్రాఫిక్‌లో చిక్కుకుని పరీక్ష కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యంగా చేరుకుంది. దీంతో ఏడాది పాటు కష్టపడి సిద్ధమైన ఆమె పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోయినట్లు తెలిసింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

**ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్.. యువకుడి ప్రాణం బలి**

మణుగూరు--బయ్యారం రహదారిపై ఇసుక లారీల కారణంగా ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలు ఎంతటి విషాదాలకు దారితీస్తున్నాయో సోమవారం జరిగిన ఘటన స్పష్టం చేసింది. చిక్కుడుగుంట గ్రామానికి చెందిన వంశీ (35) పురుగుల మందు సేవించి అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు అత్యవసర చికిత్స కోసం అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తున్నారు. అయితే మార్గమధ్యంలో ఇసుక లారీలతో ఏర్పడిన భారీ ట్రాఫిక్ జామ్‌లో అంబులెన్స్ చిక్కుకుపోవడంతో సమయానికి వైద్యం అందలేదని కుటుంబ సభ్యులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనంతరం వంశీ మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

**ఇంకెంత మంది బలైతే స్పందిస్తారు?**

ఒకవైపు విద్యార్థిని భవిష్యత్తు దెబ్బతినగా, మరోవైపు యువకుడు ప్రాణాలు కోల్పోవడం అధికార యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమని స్థానికులు ఆరోపిస్తున్నారు. అత్యవసర సేవలకు సైతం దారి లేకుండా ఇసుక లారీలను రహదారులపై నిలిపివేయడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలి**

ఇసుక ర్యాంపుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా భారీ సంఖ్యలో లారీలు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ సంబంధిత శాఖలు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల తనిఖీలు, రవాణా క్రమబద్ధీకరణలో అధికారులు విఫలమయ్యారని విమర్శిస్తున్నారు.

**ఎమ్మెల్యే, కలెక్టర్ జోక్యం కోరుతున్న ప్రజలు**

ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి పరిస్థితిని సమీక్షించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి ఇసుక ర్యాంపుల నుంచి జరుగుతున్న అక్రమ రవాణాపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ర్యాంపుల యాజమాన్యాలు, అక్రమ రవాణాదారులు, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఒక విద్యార్థిని భవిష్యత్తు..**

ఒక యువకుడి ప్రాణం బలైపోయిన తర్వాత కూడా స్పందన లేకపోతే మరెంత మంది మూల్యం చెల్లించాలి?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మరిన్ని విషాదాలు చోటుచేసుకునే లోపు ఇసుక లారీల రాకపోకలను క్రమబద్ధీకరించి, అత్యవసర వాహనాలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం మణుగూరు,బయ్యారం రహదారిపై నెలకొన్న పరిస్థితులు ప్రజల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

# చిరకాల వాంఛ నెరవేరిన వేళ

**మొదటి పేజీ తరువాయి...**

కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క (ధనసరి అనసూయ) సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల నాటి కలను సాకారం చేయడంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అసాధారణమైన పట్టుదలతో కృషి చేశారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ప్రశంసించారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటి సాధన కోసం నిరంతరం శ్రమించే నాయకులు సమాజానికి ఎంతో అవసరమని, అలాంటి నాయకులను ప్రజలు గుండెల్లో పెట్టుకుని ఆదరించాలని మంత్రి సీతక్క తెలిపారు.సిర్సవాడ గ్రామం వద్ద దుందుభి వాగుపై రూ.20 కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ...., ఈ వంతెన నిర్మాణం కేవలం ఒక అభివృద్ధి కార్యక్రమం మాత్రమే కాదని, వేలాది మంది ప్రజల జీవితాలను సులభతరం చేసే చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కల నేడు నిజమవుతుండడం ఆనందంగా ఉందని బ్రిడ్జి నిర్మాణానికి నాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి, ప్రజలకు జన్మదిన కానుకగా ఈ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన జరిగేలా చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం శ్రమించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రత్యేక అభినందనలకు అర్హులని కొనియాడారు.

ఈ బ్రిడ్జి నిర్మాణంతో నాగర్‌కర్నూల్, జడ్చర్ల నియోజకవర్గాల మధ్య అనుసంధానం మరింత బలపడుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో దుందుభి వాగు ఉద్ధృతంగా ప్రవహించే సమయంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని చెప్పారు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు, అత్యవసర సేవలు పొందాల్సిన ప్రజలందరికీ ఈ వంతెన ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

వాగులపై వంతెనలు లేకపోతే గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంతటి కష్టాలు పడతారో తనకు బాగా తెలుసని మంత్రి చెప్పారు. తాను కూడా అడవి ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తినేనని, ప్రజల ఇబ్బందులను దగ్గరగా చూసిన అనుభవం తనకు ఉందన్నారు. అందుకే గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత కోసం అనేక విప్లవాత్మక కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి వివరించారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం బలపడుతుందని, కుటుంబం బలపడితే సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా పాలన అందిస్తున్న ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఈ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పాలమూరులో 14కి 14 సీట్లు గెలిచి, కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని ఓడిస్తాం..

**మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**

**అచ్చంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం**

**కార్యకర్తలు గట్టిగా పనిచేసి అచ్చంపేట గడ్డపై గులాబీ జెండా ఎగరేయాలి**

**బీఆర్ఎస్ సోషల్ మీడియా అద్భుతంగా పనిచేస్తోంది**





నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: ఉమ్మడి పాలమూరులో 14కి 14 సీట్లు గెలిచి, కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని ఓడిస్తామని మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని బి కే ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే అచ్చంపేట బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త మర్రి



జనార్ధన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోకల మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన "అచ్చంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..

రేవంత్ రెడ్డి మొనగాడు కాదు, మోసగాడు అని, నల్లమల పేరు చెప్పి నల్లమల గౌరవాన్ని రేవంత్ రెడ్డి తగ్గిస్తున్నాడని విమర్శించారు.

ఇప్పటి వరకు రైతు భరోసా కింద రూ.29,350 కోట్ల బకాయిలు చెల్లించలేదు. కానీ ఈ ప్రభుత్వంలో బోనస్ కాస్తా బోగస్ అయింది. కేంద్ర ప్రభుత్వం జొన్నలు, మక్కలు, సోయాబీన్, పల్లి, సన్‌ఫ్లవర్ పంటలను కొంత మేరకే కొనుగోలు చేస్తుంది. కేంద్రం ఎంత కొనమంటే అంతే కొంటామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటోంది. ఖరీఫ్ సీజన్‌లో వడ్ల కొనుగోలు చేసే పరిస్థితి ఉండదు. దళారులు, మిల్లర్ల చేతిలో రేవంత్ రెడ్డి తోలుబొమ్మ. ఆయన ఎవరి తోలు తీయలేదు. రాష్ట్రాన్ని సాధించిన పార్టీగా ప్రజల కోసం పోరాడుతూనే ఉంటాం. తెలంగాణ కోసం రాజీనామాలతో చరిత్ర సృష్టించిన నాయకుడు కేసీఆర్, బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా రాదంటున్న రేవంత్ రెడ్డి, భవిష్యత్తులో బీఆర్ఎస్ పాలకపక్షం అవుతుందని ఒప్పుకున్నట్టే. 100 స్థానాల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాల వారికి కేసీఆర్ న్యాయం చేశారు. కార్యకర్తలు గట్టిగా పనిచేసి అచ్చంపేట గడ్డపై గులాబీ జెండా ఎగరేయాలి. బీఆర్ఎస్ సోషల్ మీడియా అద్భుతంగా పనిచేస్తోంది. ఎవరు కేసులు పెట్టారో, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, రాష్ట్ర నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# "పౌల్ట్రీ ఫామ్"షెడ్లలో నుండి.. "తరగతి గదిలోకి" చిన్నారులు..!

**ఎంఈఓ, కృషితో పలక, బలపం, పట్టిన విద్యార్థులు**

**మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, చేతుల మీదుగా బ్యాగులు, పలకలు, అందజేత**

**విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంఈఓ**

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: ఇప్పటివరకు పౌల్ట్రీ ఫామ్, రైస్ మిల్లుల షెడ్లలో ఉన్న చిన్నారులు ఇప్పుడు పలక బలపం పట్టి తరగతి గదిలోకి చేరుకున్నారు మండల విద్యాధికారి కృషితో ఆ చిన్నారులకు దాతల సహకారంతో యూనిఫామ్స్, పలకలు, నోట్ పుస్తకాలు, అందజేసి పలక బలపం పట్టించి అక్షరాలు దిద్దే కార్యక్రమాన్ని స్వయంగా రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండల విద్యాధికారి,ఎంఈఓ, టి.మనోహర్ విద్యార్థులకు అక్షరాభ్యాసం చేసి విద్యను అందించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు షాద్ నగర్ పరిధిలోని బిబిరావు నగర్, పౌల్ట్రీ ఫామ్ , రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కూలీల చిన్నారులు సుమారు 60 మందినీ గుర్తించి విద్యను నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో ఇప్పటివరకు బడి అంటే తెలియదు అక్షరం అంటే అసలే తెలియదు వారికి చదువు ఎట్లా ఉంటుందో కూడా తెలియదు కానీ వారిని గుర్తించి వారికి విద్యను అందించాలనే సంకల్పంతో విశేష కృషిచేసి బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక





అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు బడిలోకి చేర్పించి పలక బలపం పట్టించి అక్షరాలు దిద్దించారు విద్యార్థులకు బ్యాగులు పలకలు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బస్వం, వైస్ చైర్మన్ అందే మోహన్ చేతుల మీదగా విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పాతూరి వెంకట్రావు, యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సింలు గౌడ్, ఫరూక్ నగర్ మండల కార్యదర్శి బిజిలి సత్యం, టీయూపీఎస్ నాయకులు సురేష్ గౌడ్, సత్యం, పిఆర్టీయూ నాయకులు అంజనాయక్ , ఉపాధ్యాయులు చంద్రశేఖర్, విష్ణు, తిరుమలయ్య, సీఆర్పీలు రాధాకృష్ణ, భాగ్యలక్ష్మి,నాగమణి, ఉషపాండు ,కార్మిక సంక్షేమ సంఘం నాయకులు పినపాక ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు...



**విద్యార్థులకు భోజనం ఏర్పాటు వారితో కలిసి భోజనం చేసిన ఎంఈఓ..**

అనంతరం 60 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయించారు విద్యార్థులతో కలిసి అక్కడే మండల విద్యాధికారి టి.మనోహర్ భోజనం చేశారు పేద విద్యార్థులు విద్యను నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ దృఢ సంకల్పానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు...


## పిడుగు పడి ఆవు మృతి...



లోకేశ్వరం, జూన్ 21 అక్షిత న్యూస్ : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం లోని పిడుగు పడి ఆవు మృతి చెందిన ఘటన ధర్మోర గ్రామంలో చోటు చేసుకున్నది.గ్రామానికి చెందిన రైతు మామిడి సంజీవరెడ్డి,కు చెందిన ఆవు ఆదివారం గోదావరి పరివాహక ప్రాంతంలో మేతకు వెళ్లగా సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో మేతకు వెళ్లిన ఆవులను తిరిగి ఇంటికి తీసుకు వస్తున్న క్రమంలో పిడుగు పడి ఆవు మృతి చెందిందని రైతు మామిడి సంజీవరెడ్డి,తెలిపారు.ఆవు యొక్క విలువ సుమారు.55 వేలు ఉంటుందని ప్రభుత్వం తరపున సాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నారు...

## నేటి నుండి రైతు వేదికల వద్ద విత్తన మేళ

**రైతుల సద్వినియోగం చేసుకోవాలి: ఏఓ పద్మ**



భీమదేవరపల్లి, అక్షిత ప్రతినిధి; హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాల రైతు వేదికల వద్ద నేటినుండి వారం రోజులపాటు విత్తనం మేళ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎల్ పద్మ తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన వరి సన్నరకం విత్తనాలు, పప్పు దినుసులు, కూరగాయ విత్తనాలు, నానో యూరియా, నానో డిఏపి అందుబాటులో ఉంటాయన్నారు. విత్తన మేళను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## లింగాలలో ఘనంగా జరిగిన బిఎల్ఓ, బిఎల్ఎ టు సమావేశం

**గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య**



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: లింగాల గ్రామంలోని ప్రైమరీ స్కూల్ నందు బి ఎల్ ఓ బూత్ లెవెల్ ఆఫీసర్ , మరియు బిఎల్ఎ టు, బూత్ లెవెల్ ఏజెంట్, నాయకులతో ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. రాబోయే ఎన్నికలు మరియు ఓటరు నమోదు కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించాము ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం.

ఓటర్ల జాబితాలో తప్పుల సవరణ మరియు మరణించిన వారి పేర్ల తొలగింపుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం. స్థానిక ఓటర్లతో నిరంతరం టచ్‌లో ఉంటూ బూత్ స్థాయిని మరింత బలోపేతం చేయడం.ఈ కార్యక్రమంలో లింగాల బిజెపి మండల అధ్యక్షులు శ్రీ గువ్వాని నవీన్ , గ్రామ సర్పంచ్ శ్రీమతి ఈశ్వరమ్మ (వెంకటయ్య) , మరియు బిజెపి బి ఎల్ ఎ -టు నాయకులు కిషోర్ , మహేష్ , విష్ణు చారి పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న తీగలచెట్లు



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: పెద్దకొత్తపల్లి మండలం పెద్దకర్పాముల గ్రామంలో విద్యుత్ స్తంభాలు తీగలతో నిండి ప్రమాదకరంగా మారాయి. కొత్త స్తంభాల కోసం రైతులు అడిగితే సాకులు చెప్పే అధికారులు, కనీసం తీగలను తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, తక్షణమే తీగలను తొలగించి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి**



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** ఫోన్ కాల్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులమంటూ వ్యాపారస్తులను బెదిరింపులకు గురిచేసేవారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి అన్నారు.. ఇటీవల కొంతమంది మోసగాళ్లు తమను తాము ఫుడ్ సేఫ్టీ అధికారులుగా పరిచయం చేసుకొని దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్ల యజమానులకు ఫోన్ కాల్స్ చేస్తున్నారని, అలాంటి మోసపూరిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ అధికారి కానీ, వారి సిబ్బంది కానీ ఎవరికి ఫోన్ కాల్స్ చేయరని, కాబట్టి ఇలాంటి కాల్స్ వస్తే వాటిని నమ్మవద్దని సూచించారు. ఎవరైనా తమను ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులమని చెప్పి ఫోన్ ద్వారా సంప్రదిస్తే, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసపూరిత చర్యలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు..

## నెక్కొండలో ఆరోగ్య కార్యక్రమాల సందడి

**పిల్లల సంరక్షణకు తల్లిదండ్రులు సహకరించాలి**

**వైద్యాధికారులు రహేలాతన్వీర్, సుమన్**



**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** మండలంలోని పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీలక కార్యక్రమాలను చేపట్టింది. వైద్యాధికారులు రహేలా తన్వీర్ మరియు సుమన్ ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశంలో, రాబోయే రోజుల్లో నిర్వహించబోయే ఆరోగ్య దినోత్సవాల వివరాలను వారు వెల్లడించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, జూన్ 16 నుంచి జూలై 31 వరకు 'స్టాప్ డయేరియా' క్యాంపెయిన్ కొనసాగుతుందని, ఈ కాలంలో పిల్లలకు విరేచనాలు సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డయేరియా బారిన పడిన పిల్లలకు ఓ.ఆర్.ఎస్. ద్రావణం మరియు జింక్ మాత్రలను ఎలా వాడాలో ఆరోగ్య కార్యకర్తల ద్వారా తెలుసుకోవాలని తల్లిదండ్రులకు స్పష్టం చేశారు. అదేవిధంగా, ఈ నెల 28న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మండలంలోని ఐదేళ్లలోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. దీనితో పాటు జూలై 13న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా, ఒకటి నుంచి పందొమ్మిదేళ్లలోపు వయస్సు ఉన్న పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మందులను అందించనున్నట్లు తెలిపారు. పిల్లల్లో రక్తహీనతను తగ్గించి, వారి ఎదుగుదలకు తోడ్పడే ఈ మందులను ప్రతి ఒక్కరూ వేయించుకోవాలని సూచించారు.

అంతేకాకుండా, వ్యక్తిగత పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించాలని, భోజనానికి ముందు చేతులు కడుక్కోవడం మరియు గోళ్లను శుభ్రంగా ఉంచుకోవడం వంటి అలవాట్లను ప్రోత్సహించాలని తల్లిదండ్రులను, అంగన్వాడీ కార్యకర్తలను కోరారు.

ఈ సమావేశంలో ఎంపీడీవో వై. లావణ్య, ఎంఈవో బి. రవికుమార్, అలంకానిపేట వైద్యాధికారి అఖిల్, ఎం.ఎల్.హెచ్.పి రాహుల్, పి.హెచ్.ఎన్ డి. అన్న మేరీ, హెల్త్ అసిస్టెంట్ ఎం. రవిచందర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ కె. మల్లేశం, స్టాఫ్ నర్స్ అర్చన, సి.ఆర్.పి ఎం. రమేష్, ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్లు జి. భాగ్యమ్మ, నజమా బేగం

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్**

**ప్రజావాణిలో మొత్తం 78 దరఖాస్తుల స్వీకరణ**

**ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, ఇతర సమస్యలపై అధిక సంఖ్యలో వినతులు**



**ములుగు, అక్షిత ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం లేదా జాప్యం చోటుచేసుకోకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 78 దరఖాస్తులు అందగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి 35, పెన్షన్లకు 18, ఇతర శాఖలకు సంబంధించిన 25 దరఖాస్తులు ఉన్నట్లు తెలిపారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ ప్రక్రియను వేగవంతం చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ కృష్ణవేణి, డీఆర్ఓ రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో టీబీజీకేఎస్ గేట్ మీటింగ్

**కార్మిక సమస్యలను పట్టించుకోని గుర్తింపు , ప్రాతినిధ్య సంఘాలు**

**టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి..**







**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గేట్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీబిజికేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి హాజరయ్యారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి కార్మికులను మభ్యపెట్టి గెలిచిన గుర్తింపు సంఘం మరియు ప్రాథమిక సంఘం నాయకులు ఇప్పటివరకు కార్మికులకు ఏ ఒక్క హక్కును కూడా సాధించలేదని కేవలం కార్మికులను మభ్యపెడుతున్నారని రాజిరెడ్డి అన్నారు.గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ , ఐఎన్టియుసి ప్రధానంగా నెలకు మూడు మెడికల్ బోర్డులు పెట్టిస్తామని ఉద్యోగులకు 250 గజాల ఇంటి స్థలం , 30 లక్షల వడ్డీ లేని రుణాన్ని , అలవెన్సుపై ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని ఇలా అనేక హామీలను ఇవ్వడమే కాకుండా సింగరేణి 25 వేల కోట్ల బకాయిలను ఒకే దఫా వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని చెప్పి ఇప్పటివరకు 57 వేల కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం పేరుకుపోయే విధంగా ప్రవర్తించినా పట్టించుకోని గుర్తింపు సంఘం ప్రాథమిక సంఘం నాయకులు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ పరిరక్షణకై గోదావరిఖనిలో సభ నిర్వహించిన అనంతరం 335 డిపెండెంట్ ఉద్యోగులకు నియామక పత్రాలు యాజమాన్యం ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి చేయని బొగ్గును ఉత్పత్తి చేశామని తప్పుడు లెక్కలు చూపించి ఉద్యోగులకు , సంస్థకు నష్టం జరిగే పనులు చేశారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలను చెల్లించడం లేదని దీనివలన సంస్థలో స్పేర్ పార్ట్స్ కొనలేని పరిస్థితి మరియు పనిముట్లు కొనలేని పరిస్థితుల్లో యాజమాన్యం ఇబ్బందులు ఎదుర్కొంటుందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోతే పెద్ద ఎత్తున తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని కార్మిక వర్గం సమన్వయం పాటించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ విధానాలకు ఆకర్షితులై చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ , ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో కార్మికులు టీబీజీకేఎస్ యూనియన్ లో చేరారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులుచంద్రశేఖర్ , రఘువీర్ , పిపి రాజు , అన్వేష్ రెడ్డి , పిచ్చయ్య , వెంకటేశ్వర్లు , దయాకర్ , విజయ్ కుమార్ , నెమళ్ళ శ్రీనివాస్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అక్రమాలకు అడ్డాగా మారిన సెయింట్ గాబ్రియల్, ఇతర ప్రైవేట్ పాఠశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

**బీజేపీ నాయకుల డిమాండ్**

**మండల విద్యాధికారికి బీజేపీ నాయకుల ఫిర్యాదు**



**కాజిపేట్,అక్షిత ప్రతినిధి :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, అనుమతులు లేకుండా బుక్ స్టాల్ నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్న సెయింట్ గాబ్రియల్, ఇతర ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. పాఠశాల సమీపంలో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బుక్ స్టాల్, యూనిఫామ్, అధిక ఫీజులు నియంత్రించాలని డిమాండ్ చేస్తూ స్కూల్ ప్రిన్సిపాల్ పై మండల విద్యాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చిన కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని మండిపడ్డారు.ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలపై మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పాఠశాలలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి మనోజ్ కి వినతి పత్రం అందజేశారు .విద్యను వ్యాపారంగా మార్చిన ఏ విద్యాసంస్థనైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు.అక్రమ ఫీజులు, బలవంతపు పుస్తకాల విక్రయాలు, అనుమతులు లేని వ్యాపార కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ అధ్యక్షులు గంధసిరి శ్రీకాంత్, 63వ డివిజన్ అధ్యక్షులు రేణుకుంట్ల కళ్యాణ్ కుమార్, ఉపాధ్యక్షులు మద్దెల కార్తీక్, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా నాయకులు గొర్రె శ్రీనివాస్, వేణు గోపాల్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో డీటీఓ వెంకన్న మృతి

### మంత్రి పొన్నం, కలెక్టర్ రాహుల్ శర్మ తీవ్ర సంతాపం



**అక్షిత బ్యూరో, జయశంకర్ భూపాలపల్లి:** సోమవారం ఉదయం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అతివేగంగా వచ్చిన బొగ్గు లారీ ఢీకొట్టిన దుర్ఘటనలో జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీఓ) వెంకన్న ప్రాణాలు కోల్పోవడం పట్ల రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘణపురం మండలం చెల్పూర్ శివారులోని ఆర్టీఓ కార్యాలయం వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

**కలెక్టర్‌తో మాట్లాడిన మంత్రి**

ఈ ఘోర ఉదంతంపై మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ఫోన్ చేసి, ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటన అత్యంత విషాదకరమని పేర్కొంటూ, మరణించిన అధికారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు నిర్వహించిన రహదారి భద్రతా కార్యక్రమాలలో వెంకన్న చాలా చురుకుగా పాల్గొన్నారని మంత్రి గుర్తుచేసుకున్నారు. విధి



నిర్వహణలో ఉంటూ ఇలా ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్న మంత్రి, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మరణించిన వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**పార్థివ దేహాన్ని సందర్శించి కన్నీటిపర్యంతమైన కలెక్టర్**

జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న లారీ ప్రమాదంలో మరణించడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తీవ్ర సంతాపం తెలిపారు. ప్రధాన ఆసుపత్రిలో ఉంచిన వెంకన్న పార్థివ దేహాన్ని సందర్శించిన కలెక్టర్ భావోద్వేగానికి గురయ్యారు. సాధారణ బదిలీలలో భాగంగా ఇటీవల జగిత్యాల జిల్లా నుండి భూపాలపల్లి జిల్లాకు వచ్చిన వెంకన్న.. విధి నిర్వహణలో ఎంతో అంకితభావం, నిబద్ధత గల అధికారిగా గుర్తింపు పొందారని కొనియాడారు.

అనంతరం కలెక్టర్, వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాకు చెందిన వెంకన్న, 2012లో రవాణా శాఖలో ఏఎంవిఐ (ూవీఎ×)గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారని కలెక్టర్ తెలిపారు. ప్రమాదంలో మరణించిన వెంకన్నకు భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. ప్రభుత్వం తరఫున ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

**కలెక్టరేట్‌లో సంతాప సభ**

ఈ విషాద పరిణామం నేపథ్యంలో ఐడీఓసీ (×ఈూజ) కార్యాలయ సమావేశ మందిరంలో వెంకన్న సంతాప సభను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఆర్ఓ వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్

### గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం

### జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.

గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## గ్రీవెన్స్ డేలో 23 ఫిర్యాదుల స్వీకరణ :అదనపు ఎస్పీ చంద్రయ్య



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులను అదనపు ఎస్పీ చంద్రయ్య స్వీకరించారు. ఈసందర్భంగా సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ బాధితుల సమస్యలను చట్టపరంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ ఆదేశించారు.

అనంతరం అదనపు ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని అదనపు ఎస్పీ తెలిపారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ అక్షిత ప్రతినిధి:** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని స్థానిక శాసన సభ్యురాలు నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు కోదాడ పట్టణం హుజూర్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జి వీ హాస్పిటల్ ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె హెల్త్ చెకప్ చేయించుకొని.అనంతరం ఆమె మాట్లాడుతూ..దిన దినాభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణానికి జీ వీ హాస్పిటల్ ఎంతో ఉపయోగకరం అన్నారు.కోదాడ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మెరుగైన వైద్య సేవలు అందించి మంచి పేరు సంపాదించుకోవాలని హాస్పిటల్ యాజమాన్యానికి సూచించారు. వైద్యులు సేవాభావంతో పనిచేస్తే మంచి అభివృద్ధి ఉంటుందని, నూతనంగా ఏర్పాటు చేసిన వైద్యశాలలు కోదాడ పట్టణానికే మంచి పేరు వచ్చేలా కృషి చేయాలని గుర్తు చేశారు. అదేవిధంగా జీవి హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో , కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నెని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నెని బాబు , కారింగుల అంజన్ గౌడ్, రావెళ్ళ కృష్ణారావు, అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు ,మున్సిపల్ కౌన్సిలర్లు,డాక్టర్ సుబ్బారావు, కాంగ్రెస్ మహిళ నాయకులు కోదాడకు చెందిన ప్రముఖ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుచ్చర్‌కల్ గ్రామంలో మహిళలకు చీరల పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి



**జడ్చర్ల, (అక్షిత న్యూస్):** రాజాపూర్ మండల పరిధిలోని కుచ్చుర్‌కల్ గ్రామంలో నూతన శివ పరివారం, రామపరివారం ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి గ్రామ  సర్పంచ్ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ యువ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి ఆలయ పున: ప్రతిష్ట కార్యక్రమానికి మన గ్రామ మహిళలకు చీరలు పంపిణీ చేసినందుకు అభిమన్యు రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు, నూతన ఆలయాల వల్ల గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందిస్తాయని, ఆయన తెలిపారు,గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని చీరలు స్వీకరించి అభిమన్యు రెడ్డి ని ఆశీర్వదించి, ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమాలలో భక్తిశ్రద్ధల పాల్గొనాలని నిర్వాహకులు గ్రామ పెద్దలు,ప్రతినిధులు,  భక్తులు, ఉపసర్పంచి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## బోగారం గ్రామపంచాయతీ సిబ్బందికి రక్షణగా సర్పంచ్ కునురు సాయి కుమార్ గౌడ్ వ్యక్తిగత ప్రమాద బీమా



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:**  యాదాద్రి భువనగిరి జిల్లా మండలం రామన్నపేట గ్రామంబోగారం, ఈరోజు :గ్రామ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ, పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది భద్రత కోసం బోగారం గ్రామ సర్పంచ్ కునురు సాయి కుమార్ గౌడ్ గారు ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ ఆయన 15 లక్షల ఉచిత వ్యక్తిగత ప్రమాద బీమా (యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్) చేయించారు. ఈ రోజు బోగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో సిబ్బందికి బీమా పత్రాలను సర్పంచ్ కునురు సాయి కుమార్ గౌడ్ గారు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ, “ఎండనక, వాననక గ్రామ పారిశుధ్యం, నీటి సరఫరా, ఇతర అత్యవసర సేవల కోసం శ్రమిస్తున్న పంచాయతీ కార్మికుల ఆరోగ్య భద్రత, సంక్షేమం మా బాధ్యత. విధి నిర్వహణలో వారికి ఎలాంటి అవాంఛనీయ ప్రమాదం జరిగినా, వారి కుటుంబాలు రోడ్డున పడకుండా ఆర్థిక భరోసా కల్పించడానికే ఈ ప్రమాద బీమా చేయించడం జరిగింది” అని పేర్కొన్నారు. సర్పంచ్ గారి ఈ మానవతా దృక్పథంపై బోగారం గ్రామపంచాయతీ సిబ్బంది మరియు కార్మికులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. తమ కుటుంబాలకు పెద్ద దిక్కుగా నిలిచి, ఈ బీమా సౌకర్యం కల్పించినందుకు సర్పంచ్ కునురు సాయి కుమార్ గౌడ్ గారికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , పంచాయతీ కార్యదర్శి సుధా  మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుతూనే ఉజ్వల భవిష్యత్తు

### సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**కోదాడ అక్షిత ప్రతినిధి:** విద్యార్థులకు చదువుతూనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ బాలుర  హైస్కూల్ నందు స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహావిష్కరణ మహోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై  ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ

పాఠశాలల్లో చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని



అన్నారు. విద్యాబుద్ధులు నేర్పే ఆలయాలైన పాఠశాలల్లో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావనను, ఏకాగ్రతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అప్పుడే గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని సూచించారు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. సమాజ సేవలో భాగస్వామ్యమవుతూ, పాఠశాలలో విగ్రహాన్ని ఏర్పాటు చేసిన స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నీల సత్యనారాయణ మరియు ట్రస్ట్ సభ్యులను ఆమె ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ నీలా సత్యనారాయణ, చారు గండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఎంఈఓ సలీం షరీఫ్, ఓరుగంటి కిట్టు, స్థానిక కౌన్సిలర్ సైది బాబు, చెన్నకేశవరావు, పందిరి సత్యనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, వెంపటి వెంకటరమణ, దేవరశెట్టి శంకర్రావు, సతీష్, సాయి, ప్రసాద్, ఓరుగంటి రమాదేవి, యధా రాణి, నాగలక్ష్మి, స్వాతి, సత్య, విజయలక్ష్మి,రంగారావు, కాలంగి వెంకటేశ్వర్లు, కందిబండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# బొగ్గు కనిపించడం లేదని వస్తున్న కథనాల్లో వాస్తవం లేదు

### వెంకన్న జాదవ్

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** సింగరేణి యాజమాన్యం పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణకు కట్టుబడి ఉందని డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) వెంకన్న జాదవ్

అన్నారు..సంస్థపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని ఆయన పేర్కొన్నారు. బొగ్గు రవాణా వ్యవస్థను మరింత ఆధునికీకరించేందుకు సంస్థ నిరంతరం చర్యలు చేపడుతోందని తెలిపారు.

భూపాలపల్లి సింగరేణి ఏరియాలో సోమవారం రోజు  డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) వెంకన్న జాదవ్ , ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ముందుగా ఓసీ-2 ఉపరితల గనిలోని లోడింగ్ బంకర్‌ను పరిశీలించి, అక్కడి కార్యకలాపాలను సమీక్షించారు. గనిలో పనిచేస్తున్న సిబ్బందిని వారి విధులు, బొగ్గు లోడింగ్ ప్రక్రియ, భద్రతా చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం భూపాలపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) వెంకన్న జాదవ్ మాట్లాడుతూ, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నుంచి వినియోగదారుడి వద్దకు చేరే వరకు ప్రతి దశను అత్యంత పకడ్బందీగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

ఇటీవల కొన్ని మీడియా వేదికల్లో సింగరేణి బొగ్గు చోరీకి గురవుతోందని, బొగ్గు కనిపించడం లేదని వస్తున్న కథనాల్లో ఎలాంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. సంస్థలో బొగ్గు ఉత్పత్తి,





నిల్వలు, రవాణా, విక్రయాలకు సంబంధించిన అన్ని ప్రక్రియలు పూర్తిగా డిజిటల్ వ్యవస్థల ఆధారంగా నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు.  గనుల్లో బొగ్గు ఉత్పత్తి అయిన క్షణం నుంచి వినియోగదారుడి వద్దకు చేరే వరకు ప్రతి టన్ను బొగ్గుకు సంబంధించిన సమాచారం సాప్, కోల్ నెట్ తదితర ఆన్‌లైన్ వ్యవస్థల ద్వారా నమోదు అవుతుందని తెలిపారు. సింగరేణిలో ఉత్పత్తి అయ్యే బొగ్గులో సుమారు 85 శాతం రైల్వే మార్గం ద్వారా, మిగిలిన 15 శాతం రోడ్డు మార్గం ద్వారా సరఫరా చేస్తున్నామని చెప్పారు. రోడ్డు మార్గంలో బొగ్గు రవాణా చేసే ప్రతి వాహనాన్ని ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జ్‌ల వద్ద తూకం వేస్తున్నామని, ట్రాకింగ్, జియోఫెన్సింగ్ వ్యవస్థలు ద్వారా వాహనాల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు.

అలాగే రైల్వే మార్గంలో ప్రతి వ్యాగన్‌కు సంబంధించిన లోడింగ్, డిస్పాచ్ వివరాలు డిజిటల్‌గా నమోదు అవుతున్నాయని తెలిపారు. గనులు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు, వెయిబ్రిడ్జ్‌లు, రైల్వే సైడింగ్‌లు, స్టాక్ యార్డులు, ప్రవేశ-నిష్క్రమణ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు,  ఆర్ఎఫ్ఐడి వ్యవస్థలు, చెక్‌పోస్టులు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, భద్రతా సిబ్బంది 24 గంటలూ పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని చెప్పారు. అదనంగా ఆకస్మిక తనిఖీలు, ప్రత్యేక గస్తీలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జ్‌లు, హోలోగ్రామ్ చలానాలు, టాస్క్ ఫోర్స్ పర్యవేక్షణ, సింగరేణి సెక్యూరిటీ వ్యవస్థలు వంటి బహుళస్థాయి భద్రతా చర్యల మధ్య జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి-రవాణా ప్రక్రియలో బొగ్గు చోరీ లేదా బొగ్గు అదృశ్యమవడం వంటి ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని వెంకన్న జాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కెటికే ఓసీ 2 ప్రాజెక్ట్ ఆఫీసర్  శ్యామ్ సుందర్, డీజీఎం (క్వాలిటీ) కృష్ణ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యామ్ సుందర్ , ఎన్విరాల్మెంట్ ఆఫీసర్ టి. పోషమల్లు , గని మేనేజర్ రమాకాంత్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్  సాయికృష్ణ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు...

# విద్యాహక్కు చట్టం అమలు చేయని తెలంగాణ

**చదువు సారెడు,బలపాలు దోసెడు,డిజిటల్,టెక్నో, ఐ,ఐ,టి పేరిట దోపిడి అక్కడ ఏమి ఉండదు**

**రాష్ట్ర, జిల్లాస్థాయిలో నియంత్రణ లేని ప్రైవేట్ పాఠశాలల ఫీజులు**

**పేద వర్గాల గురించి సభలు, వేదికలు సాక్షిగా ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చేది బడా విద్యా వ్యాపారులే**

**ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు యూనిఫార్మ్స్ అన్ని తమ వద్ద కొనాలని హుకుం జారీ చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలు**

**కాసుల కక్కుర్తి కి అలవాటుపడ్డ అధికారులు చూసి చూడనట్లుగా తూతూ మంత్రపు చర్యలు**

**సిండికేట్‌గా ఏర్పడ్డ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పేదోడి చదువులపై పట్టింపులేని గురుబ్రహ్మలు**




**వరంగల్, అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో పనిచేయని విద్యా హక్కు చట్టం అలాగే నియంత్రణ లేని ఫీజులు జిల్లాల్లో రాష్ట్రస్థాయిలో ఫీజులు నియంత్రణకు సరైన నిర్ణయాలు అమలు చేసే అధికారిక కమిటీలు లేకపోవడం ఫీజులు తగ్గించాలని విద్య కోసం పేదవారి సమస్యలను పరిష్కారం చేసేందుకు మాట్లాడుతున్న విద్యావేత్తలందరూ విద్యాసంస్థలు కలిగి ఉండడం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శాపంగా మారింది.

**అమలు కాని విద్యా హక్కు చట్టం**

రాష్ట్రంలో 33 జిల్లాల్లో నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలల్లో ఏ ఒక్క పాఠశాల కూడా విద్యా హక్కు చట్టాన్ని అమలుపరచడం లేదు ప్రతి పాఠశాలలో ఉన్న సంఖ్యలో 25% విద్యా హక్కు చట్టం క్రింద పేద వర్గాలకు ఉచిత విద్యను అందించాలి కానీ చట్టం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచిన తెలంగాణ రాష్ట్రంలో చట్టాన్ని కట్టుదిట్టంగా అమలుపరచడం లేదు కారణం పాఠశాలలో నిర్వహిస్తున్నది ఏదో ఒక రాజకీయ పార్టీకి అనుబంధంగా కొమ్ముకాస్తున్న విద్యా వ్యాపారులే ప్రధాన కారణం.

**అధికారుల సర్క్యులర్లు కాగితాలకే పరిమితం**

ఇటీవల రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ ఇవ్వాలని జర్నలిస్టు సంఘాల కోరిక మేరకు ఆయా జిల్లాల్లో జిల్లా కలెక్టర్ల ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారులు ఒక సర్క్యులర్ జారీ చేసినప్పటికీ చాలా పాఠశాలల్లో ఏదో ఒక సాగు చెప్పి తప్పించుకుంటూ మేము ఇవ్వము విద్య హక్కు చట్టం అమలు చేయము మీరు ఎక్కడ చెప్పుకుంటారు చెప్పుకోండి అని తెగేసి చెబుతున్నారు. పైగా వారిచ్చే 50% ఫీజు రాయితీ ఇతరులకు తీసుకునే ఫీజులో సగం పెంచి చెబుతూ మిగతా సగం తీసేస్తున్నట్లుగా చెబుతూ వారికి పూర్తి ఫీజులు వచ్చేలా చూసుకుంటున్నారు. దీనిని జిల్లా స్థాయిలో కానీ రాష్ట్ర స్థాయిలో గాని కట్టడి చేసే అవకాశం లేకుండా ప్రభుత్వాలను మేనేజ్ చేస్తున్నారు. పాఠశాలలు వాటి ఖర్చులు భరించేది మేము ఎవరి ఆదేశాలు పాటించము అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

**విద్య బోధనలు ఆపేసి వ్యాపారం మొదలుపెట్టిన గురుబ్రహ్మలు**

ఫీజులు మాత్రమే కాకుండా చాలా పాఠశాలల్లో పుస్తకాలు బట్టలు షూ సాక్సులు అన్నీ కూడా పాఠశాల నిర్ణయించిన ధరలకే కొనాలని ఉక్కుమ్ జారీ చేస్తూ వారికి అనుబంధంగా ఉన్న బుక్ స్టాల్స్ లో బట్టల దుకాణాల్లో సంబంధాలు ఏర్పరచుకొని అక్కడే కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

**ప్రభుత్వ అలసత్వం విద్యపై నిర్లక్ష్యమే ప్రైవేట్ పాఠశాలలకు వరంగా మారింది**

ప్రభుత్వ పాఠశాలల్లో అరాకోరా సౌలతలు సరైన ఉపాధ్యాయులు లేక కొన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు డ్రాప్ అవుట్ అవుతున్నారు. దీనిని అదునుగా భావించిన ప్రైవేట్ పాఠశాలలు ఏ మాత్రం జాలి కరుణ లేకుండా వారు అనుకున్న ఫీజులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. తమ పిల్లలను మంచిగా చదివించాలని పేదవాడి కళ కలగానే మిగిలిపోయిందా అనే అనుమానం కలుగుతుంది. ఎన్ని చేస్తున్న ప్రభుత్వాలు తూతూ మంత్రంగా సర్క్యులర్లు జారీ చేస్తూ వారిచ్చిన నిర్ణయాలను అమలవుతున్నాయా లేదా అనే విషయాన్ని గాలికి వదిలేసాయి ఇప్పటికైనా జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో ఫీజు నియంత్రణ కమిటీలు పుస్తకాల పైన ఏ పుస్తకాలు వాడాలి ఎంత వరకు చదివి ఉండాలి సిలబస్ ఎలా ఉండాలి అనే విషయాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకొని పిల్లలను మంచిగా చదివించాలని పేదవాడికలను కల్ల కాకుండా చూడాలని విద్యా వైద్యం ఉపాధి సక్రమంగా అందించలేని ఈ ప్రభుత్వాలు కనీసం ఉచిత నాణ్యమైన విద్య అందించి పేద వర్గాలను ఈ అగ్రవర్ణ విద్యా దోపిడి నుంచి కాపాడాలని వేడుకుంటున్నారు.


# ద్రగ్స్ రహిత సమాజమే మనందరి లక్ష్యం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**




**వరంగల్, అక్షిత బ్యూరో:** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే మనందరి ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకోని మత్తు పదార్థాల నియంత్రణ విభాగమైన తెలంగాణ ఈగల్ ఫోర్స్ విభాగం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం కల్పిస్తూ నూతనంగా రూపోందించిన వాల్ పోస్టర్లను వరంగల్ పోలీస్ కమషనర్ సోమవారం అవిష్కరించారు.

మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నేటి నుండి వారం రోజులు పాటు  వరంగల్ పోలీస్ కమిషనరేట్ నిర్వహించే అవగాహన కార్యక్రమాలపై వరంగల్ పోలీస్ కమిషనర్ సిసిఆర్‌బి ఏసిపి డేవిడ్ రాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ముమ్మరంగా ప్రచారం కోనసాగించాలని, ముఖ్యంగా పాఠశాలలు, కళాశాల విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకుగాను పెద్ద సంఖ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పనిచేసే సైనికుడిగా విద్యార్థులను తీర్చిదిద్దాలని, యువతను మత్తు బానిసలుగా మారకుండా యువతను కాపాడుకోవాల్సిన బాధ్యతని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.




అనంతరం తెలంగాణ ఈగల్ ఫోర్స్ జారీ చేసిన "ఐయామ్ ఏ యాంటీ డ్రగ్స్ సోల్జర" ఫోటో బూత్‌లో పోలీస్ కమిషనర్ ఫోటో దిగి యువతకు స్ఫూర్తినిచ్చారు.

ఈ కార్యక్రమములో ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్‌కుమార్, ఏసిపిలు డేవిడ్‌రాజు, జాన్‌నర్సింహులు, వెంకటేష్, ఇన్స్‌స్పెక్టర్ సంజీవ్‌రావు, దామెదార్ రెడ్డి, మల్లయ్య,సురేష్ పాల్గోన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా 10,922 కేసులు పరిష్కారం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. వీటి ద్వారా 10922 కేసులు పరిష్కార మయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 1 కోటి 17 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -1880, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు-2864, ఈ పెట్టి కేసులు -201, డ్రంకెన్ అండ్ డ్రైవ్, మోటార్ వెహికల్ చట్టం కేసులు-5977, సైబర్ కేసులు -197 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 1,17,95,706/- రూపాయలు బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు.

రాజీ మార్గం రాజా మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగానికి సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయ సేవాధికారులకు ఈ సందర్భంగా సీపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. రెండో దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సోమవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ఎంపీడీవో లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుడిసెల్లో నివసించే అర్హులైన పేదలందరికీ రెండో దశలో ఇందిరమ్మ ఇండ్లను అందివ్వాలని తెలిపారు. రెండో దశలో మంజూరైన ఇండ్లు, దరఖాస్తుల పరిశీలన, అనుమతించిన ఇండ్లు, ఎంపీడీవో లాగిన్ ల నుండి కలెక్టర్ లాగిన్లకు పంపిన ఇండ్లు, తదితర వివరాలను మండలాల వారిగా ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. అనుమతుల ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. రోజు వారీగా సంబంధిత రిపోర్టులన్నీ తమకు అందజేస్తూ ఉండాలని వివరించారు. ప్రక్రియలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై సమగ్ర నివేదికలు సమర్పించాలి




కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదికలను శాఖల వారీగా సిద్ధం చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలును పర్యవేక్షించి సమీక్షించేందుకు ప్రభుత్వం అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించిందని కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి జిల్లాకు ప్రత్యేక అధికారిగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తు నియమితులయ్యారని, ఆమె త్వరలో జిల్లాలో పర్యటించి కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో నిర్వహించిన గ్రామసభలు, ప్రత్యేక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, అలాగే వార్డులు, మున్సిపల్ పట్టణాల్లో చేపట్టిన కార్యక్రమాల పూర్తి వివరాలను శాఖల అధికారులు సమగ్రంగా సిద్ధం చేసి సోమవారం సాయంత్రంలోపు సమర్పించాలని ఆదేశించారు. ప్రగతి ప్రణాళిక సభల సందర్భంగా ప్రజల నుంచి అందిన వినతులు, సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలు, శాఖల వారీగా అమలు చేసిన కార్యక్రమాలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు కలిగిన ప్రయోజనాలు, సాధించిన లక్ష్యాలు తదితర అంశాలను నివేదికల్లో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు. ప్రజా పాలన లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నివేదికలు ఖచ్చితమైన సమాచారంతో సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ముఖ్యంగా యువత డ్రగ్స్, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును సురక్షితంగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ సప్తాహ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రతీక్ జైన్ నషా ముక్త్ భారత్ అభియాన్ -- వికసిత్ భారత్ కి పహచాన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలు, సమాజం దేశ అభివృద్ధికి కూడా తీవ్ర ముప్పుగా మారుతుందని అన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. జూన్ 17 నుండి జూన్ 26 వరకు నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ సప్తాహ్ -- 2026 ద్వారా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, యువతను వ్యసనాలకు దూరంగా ఉంచడం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారికి సకాలంలో సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 14446 నేషనల్ డీ-అడిక్షన్ హెల్ప్‌లైన్ సేవలను అందుబాటులో ఉంచిందని, అవసరమైన వారు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్లు సంగీత,పాండు, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. లలితా దేవి, డీఆర్‌డీఓ జ్యోతి, జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేందర్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా వైద్య--ఆరోగ్య శాఖ (డీఎంహెచ్ఓ) కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించడంలో జిల్లా వైద్య--ఆరోగ్య శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. నూతన కార్యాలయం అందుబాటులోకి రావడం ద్వారా శాఖ కార్యకలాపాల నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగడంతో పాటు ప్రజలకు వేగవంతమైన సేవలు అందించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసేందుకు జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య--ఆరోగ్య శాఖ అధికారి లలితాదేవి, శాఖ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మత్తు వద్దు.. మనిషిగా బతుకు

### నెక్కొండలో పోలీసుల చైతన్య యజ్ఞం మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థుల పవిత్ర ప్రతిజ్ఞ






**నర్సంపేట అక్షిత ప్రతినిధి :** మత్తులో మునిగితే జీవితం శూన్యం.. లక్ష్యంతో సాగితే భవిష్యత్తు సువర్ణం అనే నినాదంతో నెక్కొండ పోలీసులు విద్యార్థుల్లో కొత్త స్ఫూర్తిని నింపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నెక్కొండ సిఐ ఆధ్వర్యంలో స్థానిక విద్యోదయ హైస్కూల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు కేవలం ప్రదర్శనలు మాత్రమే కాకుండా, డ్రగ్స్‌కు బానిసై కన్నవారిని కన్నీరు పెట్టిస్తున్న ఎందరో యువకుల జీవితాల వాస్తవ దృశ్యాలను కళ్లకు కట్టాయి. మత్తు పదార్థాల వినియోగం వల్ల తలెత్తే వ్యక్తిగత, కుటుంబ, సామాజిక మరియు ఆరోగ్యపరమైన వినాశనాన్ని విద్యార్థులు తమ ప్రసంగాల ద్వారా వివరించిన తీరు చూస్తుంటే అక్కడున్న ప్రతి ఒక్కరి గుండె ద్రవించింది. యువత దారి తప్పకుండా కాపాడటమే తమ ప్రాధాన్యతగా భావించిన నెక్కొండ పోలీసులు, మత్తుకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పోలీసుల ఈ చొరవతో ప్రభావితమైన విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, నెక్కొండ సిఐ సమక్షంలో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం తమవంతు కృషి చేస్తామని ఏకగ్రీవంగా ప్రతిజ్ఞ చేశారు. అదొక పవిత్ర సంకల్పంగా సాగిన ఈ కార్యక్రమం, వందలాది విద్యార్థుల జీవితాల్లో మార్పునకు నాంది పలికింది. మత్తును వీడి, ఉన్నతమైన లక్ష్యాల వైపు పయనించాలన్న విద్యార్థుల సంకల్పం చూస్తుంటే, రేపటి సమాజం సురక్షితంగా ఉంటుందన్న బలమైన భరోసా కనిపిస్తోంది.

## మీనాక్షి నటరాజన్,మహేష్ కుమార్ గౌడ్‌కు వరంగల్‌లో ఘన స్వాగతం





**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ-మురళీధర్ రావు ఘన స్వాగతం పలికారు.

అనంతరం వరంగల్ ఆర్‌డబీ గెస్ట్ హౌస్‌లో వారితో ప్రత్యేకంగా సమావేశమై పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన వ్యూహాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకత్వంతో అభిప్రాయాలు పంచుకున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు చేరువయ్యేలా సమిష్టిగా కృషి చేయాలని నాయకత్వం సూచించగా, ఆ దిశగా కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా ముందుకు సాగాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, కడియం శ్రీహరి,నాయిని రాజేందర్ రెడ్డి,గండ్ర సత్యనారాయణ,రేవూరి ప్రకాష్ రెడ్డి,కూడా ఛైర్మెన్ వెంకట రామ్ రెడ్డి,ఎంపీ,కడియం కావ్య మాజీ మేయర్ గుండు సుధారాణి,ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.